VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ గురువారం 23 ఏప్రిల్ 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:03 సంచిక: 274

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




**కాళేశ్వరం పై సీబీఐ విచారణకు సిద్ధమా**



## కేసీఆర్, హరీశ్ సహా పిటిషనర్లకు
# ఊరట

**తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షగట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టు తీర్పు ఒక గట్టి 'చెంపపెట్టు' అని కేటీఆర్ అభివర్ణించారు. భారత రాజ్యాంగానికి, చట్టాలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా దేశంలోని గౌరవ న్యాయస్థానాలు చూస్తూ ఊరుకోవని ఈ తీర్పుతో మరోసారి రుజువైందని కేటీఆర్ పేర్కొన్నారు.**

- పీసీ ఘోష్ కమిషన్ కాదు.. ముమ్మాటికీ పీసీసీ నివేదిక
- రాజకీయ కుట్రలు పక్కన పెట్టి రైతన్నల కోసం పనిచేయండి
- హైకోర్టు తీర్పుపై మీడియాతో కెటిఆర్

హైదరాబాద్: కాళేశ్వరం కాదని, కాంగ్రెస్ చేసిన కుట్రలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికపై బుధవారం హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. హైకోర్టు తీర్పు కాంగ్రెస్ కుట్రలకు చెంపపెట్టు అని కేటీఆర్ అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ సర్కార్ రాజకీయ కుట్రలు పక్కన పెట్టి రైతన్నల కోసం పని చేయాలని హితవు పలికారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, ముమ్మాటికీ పీసీసీ నివేదిక అని మేము ముందు నుంచి చెబుతుంది ఇవాళ అక్షరాల నిజమని తేలిపోయిందన్నారు.. కేసీఆర్‌పై దుష్ప్రచారం చేసిన వారి చెంప చెళ్లుమనించే విధంగా హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఇవాళ గెలిచింది.. తెలంగాణ ప్రజలు, రైతులు, కాళేశ్వరం కూలింది..

> 'ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ధర్మం జయించింది. కాంగ్రెస్ కుట్రలు బయటపడ్డాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలు పక్కనపెట్టి డ్రామాలాడారు. హైకోర్టు తీర్పుతో రేవంత్ నిజ స్వరూపం బయటపడింది. ఇప్పటికైనా కాంగ్రెస్ కక్ష సాధింపులు ఆపాలి. పిల్లర్ల మరమ్మత్తులు చేసి రైతుల ప్రయోజనాలు కాపాడాలి. ముమ్మాటికీ కాళేశ్వరం.. తెలంగాణకు ప్రాణేశ్వరమే'

ప్రాజెక్టు నిర్మాణంలో కృషి చేసిన ఇంజినీర్లు. మూడేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై దుష్ప్రచారం చేసింది. ఇవాళ తెలంగాణలో పారుతున్న ప్రతినీటి బొట్టు కేసీఆర్ కృషే. భూమిపై గోదావరి పారినన్ని రోజులూ కేసీఆర్ చరిత్రను ఎవరూ చెరిపివేయలేరు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, పీసీసీ నివేదిక అని నేను అప్పుడే చెప్పాను. హైకోర్టు తీర్పుతో అందరికీ ఇవాళ జ్ఞానోదయం కలిగి ఉంటుంది. కాళేశ్వరం కచ్చితంగా తెలంగాణకు వరప్రదాయని. రూ.94వేల కోట్లు ఖర్చు అయితే.. రూ.లక్ష కోట్లు అని దుష్ప్రచారం చేశారు. కాళేశ్వరం అంటే ఒక్క బ్యారేజీ కాదు.. మూడు బ్యారేజీలు. మేడిగడ్డపై చేసిన ఖర్చు రూ.3,800 కోట్లు మాత్రమే. కాంగ్రెస్ కుట్రల వల్లే మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని మరోసారి చెబుతున్నా. రాష్ట్రంలో చెక్‌డ్యామ్‌లను బాంబులు పెట్టి పేలుస్తున్నారు. ఈ విషయంలో కేంద్రం ఏం చేస్తోంది? మేడిగడ్డలో ఏం జరిగిందో విశ్రాంత జడ్జితో మళ్లీ విచారణ జరిపించాలని కేటీఆర్ అన్నారు.

ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేయడంతో రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ కుట్రలకు బ్రేక్ పడినట్లయిందని కేటీఆర్ స్పష్టం చేశారు. కమిషన్ విచారణలో సహజ న్యాయ సూత్రాలను పూర్తిగా విస్మరించడమే కాకుండా, నిబంధనలకు పాతరేశారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గతంలోనే స్పష్టం చేశారని, ఆ విషయాలతో ఇవాళ హైకోర్టు కూడా ఏకీభవించడం హర్షణీయమని ఆయన తెలిపారు. రాజకీయ కక్ష సాధింపు కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్న తీరును ఈ తీర్పు ఎండగట్టిందని ఆయన అభిప్రాయపడ్డారు. రెండున్నరేళ్లుగా కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టును పడావు పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ముక్కు నేలకు రాసి, రాష్ట్రంలోని అన్నదాతలకు క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే మేడిగడ్డ బ్యారేజీలో స్వల్పంగా దెబ్బతిన్న రెండు పిల్లర్లను రిపేర్ చేసి, రాష్ట్రంలోని లక్షలాది మంది రైతుల సాగునీటి కష్టాలు తీర్చాలని సూచించారు. రాజకీయ క్రీడ కంటే రైతుల ప్రయోజనాలే ముఖ్యమని కేటీఆర్ హితవు పలికారు. గోదావరి జలాలను పక్కరాష్ట్రానికి దోచిపెట్టి, తెలంగాణలో వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టే కుతంత్రాలను ఇంకా కొనసాగించాలని చూస్తే రేవంత్ సర్కారుకు రైతుల చేతిలోవాతలు తప్పవని కేటీఆర్ హెచ్చరించారు. ప్రాజెక్టుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ, రైతుల పొలాలకు నీరు అందకుండా చేస్తున్న ప్రభుత్వ వైఖరిని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని, రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



2లో..

- ఎంవోయూలు కుదుర్చుకున్న కంపెనీలకు భూ కేటాయింపులు
- ప్రముఖ కంపెనీలకు తొలి విడతలో భూములు
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ సూచన

## దావోస్, గ్లోబల్ సమ్మిట్ పెట్టుబడులపై ఆరా



2లో..

## ప్రభుత్వ వైఫల్యాన్ని బయటపెట్టిన హైకోర్టు తీర్పు

- హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు
- కాళేశ్వరం అవినీతి విచారణలో సర్కార్ విఫలం
- అవకతవకలపై ఇన్నేళ్లయినా చర్యలు లేవు
- విమర్శలు గుప్పించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



2లో..

## హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు
# చెంపపెట్టు

- పీసీ ఘోష్ కమిషన్ కాదు.. ముమ్మాటికీ పీసీసీ నివేదిక
- రాజకీయ కుట్రలు పక్కన పెట్టి రైతన్నల కోసం పనిచేయండి
- హైకోర్టు తీర్పుపై మీడియాతో కెటిఆర్

కాళేశ్వరం కచ్చితంగా తెలంగాణకు వరప్రదాయని. రూ.94వేల కోట్లు ఖర్చు అయితే.. రూ.లక్ష కోట్లు అని దుష్ప్రచారం చేశారు. కాళేశ్వరం అంటే ఒక్క బ్యారేజీ కాదు.. మూడు బ్యారేజీలు. మేడిగడ్డపై చేసిన ఖర్చు రూ.3,800 కోట్లు మాత్రమే. కాంగ్రెస్ కుట్రల వల్లే మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని మరోసారి చెబుతున్నా. రాష్ట్రంలో చెక్‌డ్యామ్‌లను బాంబులు పెట్టి పేలుస్తున్నారు.




2లో..

## ఆర్టీసీ సమ్మెతో బస్సులకు రెస్ట్



2లో..

## వాయిదాల్లో ఓటుకు నోటు
# కేసు విచారణ

### రెండు వారాలకు వాయిదా వేసిన సుప్రీం

# అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి రూ.148 కోట్లు

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ



హైదరాబాద్: తెలంగాణలో అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి రూ.148 కోట్లకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. బ్రిడ్జిలు ఉన్నా అప్రోచ్ రోడ్లు లేక నిరుపయోగంగా మారాయని కేబినెట్ దృష్టికి వచ్చింది. పెండింగ్‌లో ఉన్న అప్రోచ్ రోడ్ల పనులను వెంటనే ప్రారంభించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన ఇన్‌ఫ్రా అండ్ క్యాపిటల్ వర్క్స్ కేబినెట్ సబ్ కమిటీ బుధవారంసచివాలయంలో సమావేశమైంది. ఈ సమావేశంలో సబ్ కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. 1:4 నిష్పత్తిలో ప్రతిపాదన లు పంపాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సరైన ప్రతిపాదనలు ఉంటే త్వరితగతిన ఆమోదించాలని మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. జూన్ 8వ తేదీలోపు పనులు పూర్తి చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మార్గనిర్దేశం చేశారు. ప్రతి వారం పనుల పురోగతిపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. టెండర్లు, పనుల నాణ్యతపై కఠిన పర్యవేక్షణ ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు.

వేగుచుక్క

# అన్ని మతాచారాలను ఒకే గాటన కట్టలేం



న్యూఢిల్లీ: మత స్వేచ్ఛ, సామాజిక సంస్కరణల మధ్య సమతుల్యత అనేది ఆయా కేసుల వాస్తవ పరిస్థితులు, ఆచారాల నేపథ్యంపైనే ఆధారపడి ఉంటుందని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ విచారణ కేవలం శబరిమలకే పరిమితం కాకుండా, మసీదుల్లోకి మహిళల ప్రవేశం, పార్సీ మహిళల హక్కుల వంటి ఇతర మతపరమైన అంశాలను కూడా స్పృశిస్తోంది. ఒక మతానికి చెందిన ఆచారం లేదా నిబంధనను ప్రాతిపదికగా తీసుకుని, అదే సూత్రాన్ని అన్ని మతాల ఆచారాలకు వర్తింపజేయడం సాధ్యం కాదని ధర్మాసనం పేర్కొంది. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశం, మతపరమైన ఆచారాల్లో ప్రభుత్వ జోక్యంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు తొమ్మిది మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం కీలక విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు.. మత స్వేచ్ఛ, రాజ్యాంగ పరమైన హక్కుల మధ్య ఉన్న సున్నితమైన సంబంధాన్ని స్పష్టం చేస్తున్నాయి. మతపరమైన ఆచారాల్లో ప్రభుత్వం ఎంతవరకు జోక్యం చేసుకోవచ్చనే అంశంపై ముందస్తుగా ఎలాంటి ఉమ్మడి లేదా సార్వత్రిక నిబంధనలను విధించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తొమ్మిదిమంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ కీలక అంశాలపై స్పష్టతనిచ్చింది. ఆర్టికల్ 25 ప్రకారం పౌరులకు ఉన్న మత స్వేచ్ఛను గౌరవిస్తూనే, అవసరమైన చోట సామాజిక సంస్కరణల కోసం ప్రభుత్వం జోక్యం ఏ మేరకు ఉండాలనేది న్యాయస్థానం నిశితంగా పరిశీలిస్తోంది. ప్రభుత్వ జోక్యంపై ముందస్తుగా గైడ్‌లైన్స్ జారీ చేయడం వల్ల భవిష్యత్తులో వచ్చే వివిధ కేసుల విచారణకు ఆటంకం కలిగే ప్రమాదం ఉందని ధర్మాసనం భావించింది. మతపరమైన హక్కులు 'రాజ్యాంగ నైతికత'కు లోబడి ఉండాలా లేదా అనే కీలక ప్రశ్నపై ఈ విచారణ కొనసాగుతోంది. ఏడో రోజు విచారణ ద్వారా సుప్రీంకోర్టు మతపరమైన విషయాల్లో న్యాయవ్యవస్థ, ప్రభుత్వ పరిధులను అత్యంత జాగ్రత్తగా విశ్లేషిస్తోంది. శబరిమల తీర్పును

పున:సమీక్షించే క్రమంలో వెలువడే ఈ నిర్ణయాలు భారతదేశంలోని అన్ని మతాల ఆచార వ్యవహారాలపై సుదూర ప్రభావం చూపే అవకాశం ఉంది. తొమ్మిది మంది సభ్యుల ధర్మాసనం తీసుకునే నిర్ణయం మతపరమైన హక్కుల విషయంలో ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుంది.

# హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు



హైదరాబాద్: కూలింది.. కాళేశ్వరం కాదని, కాంగ్రెస్ చేసిన కుట్రలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికపై బుధవారం హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. హైకోర్టు తీర్పు కాంగ్రెస్ కుట్రలకు చెంపపెట్టు అని కేటీఆర్ అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ సర్కార్ రాజకీయ కుట్రలు పక్కన పెట్టి రైతన్నల కోసం పని చేయాలని హితవు పలికారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, ముమ్మాటికీ పీసీసీ నివేదిక అని మేము

ముందు నుంచి చెబుతుంది ఇవాళ అక్షరాల నిజమని తేలిపోయిందన్నారు.. కేసీఆర్‌పై దుష్ప్రచారం చేసిన వారి చెంప చెళ్లుమనించే విధంగా హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఇవాళ గెలిచింది.. తెలంగాణ ప్రజలు, రైతులు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కృషి చేసిన ఇంజినీర్లు. మూడేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై దుష్ప్రచారం చేసింది. ఇవాళ తెలంగాణలో పారుతున్న ప్రతినీటి బొట్టు కేసీఆర్ కృషే. భూమిపై గోదావరి పారినన్ని రోజులూ కేసీఆర్ చరిత్రను ఎవరూ చెరిపివేయలేరు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, పీసీసీ నివేదిక అని నేను అప్పుడే చెప్పాను. హైకోర్టు తీర్పుతో అందరికీ ఇవాళ జ్ఞానోదయం కలిగి ఉంటుంది. కాళేశ్వరం కచ్చితంగా తెలంగాణకు వరప్రదాయని. రూ.94వేల కోట్లు ఖర్చు అయితే.. రూ.లక్ష కోట్లు అని దుష్ప్రచారం చేశారు. కాళేశ్వరం అంటే ఒక్క బ్యారేజీ కాదు.. మూడు బ్యారేజీలు. మేడిగడ్డపై చేసిన ఖర్చు రూ.3,800 కోట్లు మాత్రమే. కాంగ్రెస్ కుట్రల వల్లే మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని మరోసారి చెబుతున్నా. రాష్ట్రంలో చెక్‌డ్యామ్‌లను బాంబులు పెట్టి పేలుస్తున్నారు. ఈ విషయంలో కేంద్రం ఏం చేస్తోంది? మేడిగడ్డలో ఏం జరిగిందో విశ్రాంత జడ్జితో మళ్లీ విచారణ జరిపించాలని కేటీఆర్ అన్నారు.

తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షగట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టు తీర్పు ఒక గట్టి 'చెంపపెట్టు' అని కేటీఆర్ అభివర్ణించారు. భారత రాజ్యాంగానికి, చట్టాలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా దేశంలోని గౌరవ న్యాయస్థానాలు చూస్తూ ఊరుకోవని ఈ తీర్పుతో మరోసారి రుజువైందని కేటీఆర్ పేర్కొన్నారు. ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేయడంతో రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ కుట్రలకు బ్రేక్ పడినట్లయిందని కేటీఆర్ స్పష్టం చేశారు. కమిషన్ విచారణలో సహజ న్యాయ సూత్రాలను పూర్తిగా విస్మరించడమే కాకుండా, నిబంధనలకు పాతరేశారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గతంలోనే స్పష్టం చేశారని, ఆ విషయాలతో ఇవాళ హైకోర్టు కూడా ఏకీభవించడం హర్షణీయమని ఆయన తెలిపారు. రాజకీయ కక్ష సాధింపు కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్న తీరును ఈ తీర్పు ఎండగట్టిందని ఆయన అభిప్రాయపడ్డారు. రెండున్నరేళ్లుగా కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టును పడావు పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ముక్కు నేలకు రాసి, రాష్ట్రంలోని అన్నదాతలకు క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే మేడిగడ్డ బ్యారేజీలో స్వల్పంగా దెబ్బతిన్న రెండు పిల్లర్లను రిపేర్ చేసి, రాష్ట్రంలోని లక్షలాది మంది రైతుల సాగునీటి కష్టాలు తీర్చాలని సూచించారు. రాజకీయ క్రీడ కంటే రైతుల ప్రయోజనాలే ముఖ్యమని కేటీఆర్ హితవు పలికారు.గోదావరి జలాలను పక్కరాష్ట్రానికి దోచిపెట్టి, తెలంగాణలో వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టే కుతంత్రాలను ఇంకా కొనసాగించాలని చూస్తే రేవంత్ సర్కారుకు రైతుల చేతిలోవాతలు తప్పవని కేటీఆర్ హెచ్చరించారు. ప్రాజెక్టుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ, రైతుల పొలాలకు నీరు అందకుండా చేస్తున్న ప్రభుత్వ వైఖరిని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని, రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# వాయిదాల్లో ఓటుకు నోటు కేసు విచారణ

న్యూఢిల్లీ:ఓటుకు నోటు కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. జస్టిస్ జేకే మహేశ్వరి నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం ఈ కేసును మరో రెండు వారాల తర్వాత విచారిస్తామని తెలిపింది. ఈ ధర్మాసనంలో జస్టిస్ విజయ్ బిష్ణోయ్ కూడా సభ్యుడిగా ఉన్నారు. మంగళవారం ఈ కేసు విచారణ జరిగింది. ముఖ్యంగా ఈ కేసులో రెండు కీలక పిటిషన్లు విచారణకు వచ్చాయి. ఒకటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ కాగా, మరొకటి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ కీలక నేత సండ్ర వెంకట వీరయ్య దాఖలు చేసినది. సీఎం రేవంత్ రెడ్డి తన పిటిషన్‌లో ఓటుకు నోటు కేసును అవినీతి నిరోధక చట్టం కింద కాకుండా ఎన్నికల చట్టాల ప్రకారమే విచారించాలని కోరారు. ఈ కేసును క్రిమినల్ అవినీతి కేసుగా కాకుండా ఎన్నికల ఉల్లంఘనగా పరిగణించాలని ఆయన వాదించారు. మరోవైపు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తనపై నమోదైన ఈ కేసులో తన పేరును పూర్తిగా తొలగించాలని సుప్రీంకోర్టును అభ్యర్థించారు. తనపై ఉన్న ఆరోపణలకు తగిన ఆధారాలు లేవని ఆయన వాదించారు. ఈ రెండు పిటిషన్లను కలిపి విచారించాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. దీంతో ఈ కేసు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఓటుకు నోటు కేసు గతంలో కూడా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఓటుకు నోటు కేసు విచారణ వాయిదా పడినప్పటికీ, ఈ కేసు ప్రాధాన్యం మాత్రం తగ్గలేదు. వచ్చే విచారణలో కోర్టు తీసుకునే నిర్ణయాలు రాజకీయంగా కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, నైతిక విలువలపై ఈ కేసు కీలకంగా నిలుస్తోంది.ం

# ప్రభుత్వ కాలేజీలు, హాస్పిటళ్ల అభివృద్ధి

హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ కాలేజీలు, హాస్పిటళ్ల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. భారత సంప్రదాయ వైద్య సేవలకు ప్రాచుర్యం కల్పించి, ప్రజలకు ఉపయోగపడేలా ఆయుష్ డిపార్ట్‌మెంట్ పనివిధానం ఉండాలని మంత్రి సూచించారు. ఓపీ, ఐపీ పేషెంట్ల సంఖ్య మరింత పెరగాలన్నారు. అవసరమైన చోట డాక్టర్లు, సిబ్బందిని నియమించుకోవాలని ఆదేశించారు. సిద్ధిపేట, వికారాబాద్, భూపాలపల్లిలోని ఇంటిగ్రేటెడ్ ఆయుష్ హాస్పిటల్స్‌లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించి, వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు.ఆయుష్ మెడిసిన్ సప్లైలో గ్యాప్ ఉండకూడదని, పేషెంట్లకు అవసరమయ్యే అన్నిరకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.ప్రభుత్వ ఆయుర్వేద, హోమియోపతి

డాక్టర్లు, సిబ్బంది అటెండెన్స్‌ను స్ట్రిక్ట్‌గా మానిటర్ చేయాలని మంత్రి ఆదేశించారు. డ్యూటీలకు గైర్హాజరయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సరియైన అనుమతులు, అర్హతలు లేకుండా, ఆయుర్వేద, హోమియోపతి తదితర హాస్పిటళ్లు, క్లినిక్‌లు నడిపిస్తూ, తప్పుడు ప్రకటనలతో ప్రజలను దోచుకుంటున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబును మంత్రి ఆదేశించారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఆయుర్వేద, హోమియోపతి తదితర పేర్లతో నడుస్తున్న క్లినిక్‌లు, హాస్పిటళ్లను తనిఖీ చేయాలని, అవసరమైన అనుమతులు లేని హాస్పిటళ్లపై చర్యలు ప్రారంభించాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో ఆయుష్ వైద్య సేవలపై నేచర్‌క్యూర్ హాస్పిటల్‌లో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ బుధవారం సమీక్ష చేశారు.ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తూ, ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబు తదితరులు పాల్గొన్నారు.రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆయుష్ హాస్పిటల్స్, క్లినిక్‌లు, కాలేజీలు, తదితర అంశాలను మంత్రి ఆరా తీశారు.

# తమిళనాడులో నేడు ఒకే విడతలో పోలింగ్



న్యూఢిల్లీ: తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. అలాగే బెంగాల్లో తొలిదశ పోలింగ్ జరుగనుంది. ఈ రెండు రాష్ట్రాల్లో ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం పటిష్ట ఏర్పాట్లు చేసింది. ఎన్నికల సిబ్బంది సరంజామాతో తమకు అప్పగించిన కేంద్రాలకు చేరుకున్నారు.

తమిళనాట మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో గురువారం పోలింగ్ జరగనుంది. అధికారిక గణాంకాల ప్రకారం 5.73 కోట్ల మందికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 4,023 మంది అభ్యర్థులు తమ భవితవ్యాన్ని తేల్చుకోనున్నారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడతలో పోలింగ్ జరుగుతుండటంతో.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది.

మొత్తం 1.40 లక్షల మంది పోలీసులు ఎన్నికల విధుల్లో ఉన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని ఇప్పటికే తరలించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు భద్రత కల్పించారు. మరోసారి అధికారంలోకి రావాలని డీఎంకే నేతృత్వంలోని లౌకికవాద ప్రగతిశీల కూటమి (ఎస్‌పీఏ), ఎలాగైనా అధికారాన్ని చేజిక్కించుకోవాలని ప్రతిపక్ష ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ముమ్మర ప్రయత్నాలు చేశాయి. ఓటర్లను ఆకట్టుకునేలా పథకాలు ప్రకటించాయి. కొత్తగా సినీనటుడు విజయ్ టివికె పార్టీ కూడా అదృష్టాన్ని పరీక్షించుకోబోతోంది. దక్షిణాసియాలోనే తమిళనాడు రాష్ట్రాన్ని ఓ ఆదర్శ రాష్ట్రంగా తీర్చుదిద్దుతాని ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత స్టాలిన్ హామీ ఇవ్వగా.. తొలిసారి ఓటు వేస్తున్న ఓటర్లు ఓ తప్పుడు వ్యక్తిని ఎంచుకోవద్దని ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి విజ్ఞప్తి చేశారు. తాజా ఎన్నికల్లో ప్రముఖ సినీనటుడు విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ ఎలాంటి పొత్తులు లేకుండా బరిలో నిలిచింది. అన్ని స్థానాల నుంచీ అభ్యర్థులను నిలబెట్టిన ఈ పార్టీ.. తాజా ఎన్నికల్లో కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది. తొలిసారి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ఆ పార్టీ అధినేత విజయ్ పెరంబూర్, తిరుచురాపల్లి తూర్పు నియోజకవర్గాల నుంచి పోటీలో నిలిచారు.

పశ్చిమబెంగాల్‌లో తొలి విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొత్తం 294 అసెంబ్లీ స్థానాలకు గానూ తొలి విడతగా.. 16 జిల్లాల పరిధిలోని 152 నియోజకవర్గాల్లో పోలింగ్ నిర్వహిస్తున్నారు. అత్యంత సమస్యాత్మకమైన 8వేల పోలింగ్ కేంద్రాలను గుర్తించి.. ప్రత్యేకమైన భద్రత ఏర్పాట్లు చేశారు. పోలింగ్ జరగనున్న నియోజకవర్గాల పరిధిలో కేంద్ర బలగాలను మోహరించారు. అధికారిక సమాచారం ప్రకారం.. తొలి విడతలో సుమారు 3.60 కోట్ల మందికి పైగా ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 1.84 కోట్లు మంది పురుషులు, 1.75 కోట్లు మంది మహిళలు, 465 మంది ఇతరులు ఉన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఆ సమయానికి క్యూ లైన్లలో ఉన్న వారిని ఓటు వేసేందుకు అనుమతించనున్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కారణంగా రాష్ట్రంలో ఓట్ల సంఖ్య 7.66 కోట్ల నుంచి 6.77 కోట్లకు తగ్గింది. 2021 నాటి పరిస్థితులకు భిన్నంగా ఈసారి తృణమూల్, భాజపాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. విజయంపై ఎవరికి వారు ధీమా వ్యక్తం చేసినప్పటికీ.. విజయం నల్లేరు మీద నడకలా కనిపించడం లేదు.

# కాళేశ్వరం పై సీబీఐ విచారణకు సిద్ధమా



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్ట్ లో ఎలాంటి అవినీతి జరగలేదని పదే పదే చెబుతున్న బీఆర్ఎస్ నాయకులు నిజంగా నిర్దోషులైతే, వెంటనే స్వయంగా సీబీఐ విచారణకు డిమాండ్ చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు. కాళేశ్వరం అంశంపై హైకోర్టు 'క్లీన్ చీట్' ఇచ్చిందని తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి తీవ్రంగా విమర్శించారు. నిజంగా ఎలాంటి అవకతవకలు జరగలేదంటే, స్వతంత్ర సంస్థ ద్వారా విచారణకు ఎందుకు వెనుకంజ వేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విచారణ జరిగితే అసలు నిజాలు వెలుగులోకి వస్తాయనే భయంతోనే బీఆర్ఎస్ నాయకత్వం వెనుకడుగు వేస్తోందని, భారీ ఆర్థిక దోపిడీ, కమిషన్ల వ్యవహారం, కాంట్రాక్టుల లోపాలు అన్నీ బహిర్గతమవుతాయనే భయమే వారిని వెంటాడుతోందని మంత్రి అన్నారు. ఇదే భయంతో బీజేపీతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకుని, విచారణను తప్పించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఒక ప్రకటనలో ఆరోపించారు. వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ నాణ్యతపై ఇప్పటికే తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, మేడిగడ్డ వంటి కీలక నిర్మాణాలు కుంగిపోవడం, పంప్ హౌజ్‌లు దెబ్బతినడం వంటి సంఘటనలు యాదృచ్ఛికం కాదని స్పష్టం చేశారు. ఇవన్నీ ప్రాజెక్టులో జరిగిన పెద్ద ఎత్తున అవినీతికి నిదర్శనాలేనని పేర్కొన్నారు. నాటి టీఆర్ఎస్

ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అక్రమాల కారణంగానే కాళేశ్వరం ప్రాజెక్ట్ నాణ్యత దెబ్బతిందని, అదే విధంగా నిర్మించిన చెక్ డ్యాములు కూడా కుప్పకూలిన ఘటనలు ప్రజల ముందు ఉన్న వాస్తవాలేనని మంత్రి గుర్తు చేశారు.లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్ట్‌లో ఎలాంటి అవినీతి జరగలేదన్నట్టుగా గ్లోబల్ ప్రచారానికి దిగడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని, ఇది టీఆర్ఎస్ పాలనలో పెరిగిన మాయాజాల రాజకీయాలే అని విమర్శించారు. నిజాన్ని దాచేందుకు ప్రచార యంత్రాంగాన్ని వినియోగించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు. బీఆర్ఎస్ నాయకత్వం, ముఖ్యంగా కేసీఆర్ మరియు కేటీఆర్ ఈ అంశంపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలని, విచారణ నుంచి ఎందుకు తప్పించుకుంటున్నారో చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రాజెక్ట్ పై పూర్తి స్థాయి పారదర్శక విచారణ జరగడం ప్రజాస్వామ్యంలో కనీస బాధ్యత అని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఖర్చు చేసిన ప్రతి రూపాయిపై లెక్క చెప్పాల్సిన రోజు దగ్గరలోనే ఉందని, ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసిన వారిని చట్టం ముందు నిలబెట్టే వరకు ప్రభుత్వం వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు. నిజం మీవైపు ఉంటే విచారణకు ముందుకు రావాలని లేకపోతే మీ భయం మీ తప్పును నిరూపిస్తుందన్నారు.

# దావోస్, గ్లోబల్ సమ్మిట్ పెట్టుబడులపై ఆరా

హైదరాబాద్: ఎంఓయూలు కుదుర్చుకున్న కంపెనీలకు వివిధ ప్రాంతాల్లో కేటాయించాల్సిన భూములకు సంబంధించి పెండింగ్ భూసేకరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.కంపెనీలకు కల్పించాల్సిన సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలకు సంబంధించి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. పెట్టుబడులకు సంబంధించి దావోస్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పలు కంపెనీలతో జరిగిన ఎంఓయూ లు, పురోగతిపై సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి చర్చించారు.వివిధ రంగాలలో పెట్టుబడులకు సంబంధించి ఇప్పటి వరకు గ్రౌండ్ అయిన కంపెనీలు, పెండింగ్ వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఫ్యూచర్ సిటీతో పాటు వివిధ ప్రాంతాల్లో సంస్థలకు ప్రాధాన్యతల వారీగా కేటాయించాల్సిన భూ వివరాలను సీఎంకు తెలిపారు. డేటా సెంటర్లకు అవసరమైన నీటిని ఎస్టీపీల ద్వారా శుద్ధి చేసిన నీటిని వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలను మూడు కేటగిరీలుగా విభజించాలని సిఎం అన్నారు.

పేరున్న బ్రాండ్ సంస్థలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. వీలైనంత త్వరగా ఎంఓయూలు కుదుర్చుకున్న సంస్థలు తమ కార్యకలాపాలు మొదలు పెట్టేలా చూడాలని, ఇందుకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలను కల్పించాలన్నారు.

# రెండు రాష్ట్రాల్లో భారీగా నగదు, మద్యం, నగలు పట్టివేత

న్యూఢిల్లీ:ఎన్నికల వేళ రాజకీయ పార్టీలు ధనం, మద్యం, ఉచితాలతో ఓటర్లను ప్రలోభపెడుతుండటం సర్వసాధారణంగా మారింది. ఇలాంటి ప్రలోభాలపై ఈసీ డేగకన్ను వేస్తుంటుంది. తాజాగా తమిళనాడు, పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఉద్దేశించిన రూ.1,000 కోట్లకు పైగా విలువచేసే నగదు, మద్యం, డ్రగ్స్, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. పశ్చిమబెంగాల్‌లో రూ.472.89 కోట్లు, తమిళనాడులో రూ.599 కోట్లు విలువచేసే నగదు, మద్యం, ఆభరణాలు, డ్రగ్స్, ఉచితాలు స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ వెల్లడించింది. ఇందులో రూ.127.67 కోట్ల నగదు, రూ.106.3 కోట్ల విలువైన మద్యం, రూ.184.83 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు, రూ.215.19 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, రూ.437.97 కోట్ల విలువైన ఇతర ఉచితాలు ఉన్నట్టు ఈసీ తెలిపింది. తమిళనాడు, పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఈనెల 23న జరుగనుంది. తమిళనాడులో ఒక

విడతలో పోలింగ్ జరుగనుండగా, బెంగాల్‌లో రెండు విడతలుగా జరుగునుంది. అక్కడ రెండో విడత పోలింగ్ ఈనెల 29న ఉంటుంది. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలతో పాటు ఇప్పటికే పోలింగ్ పూర్తయిన అస్సాం, కేరళ, పుదుచ్చేరి ఎన్నికల ఫలితాలు మే 4న ప్రకటిస్తారు.

# ప్రభుత్వ వైఫల్యాన్న బయటపెట్టిన హైకోర్టు తీర్పు

హైదరాబాద్: కాళేశ్వరం అవినీతి విచారణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం అవకతవకలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికకు సంబంధించి బుధవారం తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఈ ప్రభుత్వ వైఫల్యాన్ని మరోసారి బట్టబయలు చేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగినట్లు ఆధారాలు ఉన్నప్పటికీ.. వాటిని చట్టపరంగా సమర్థవంతంగా కోర్టు ముందు ప్రవేశపెట్టడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా తగిన ఆధారాలను సమర్పించలేకపోవడం వల్ల, కమిషన్ నివేదిక ఆధారంగా తదుపరి చర్యల విషయంలో కోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వ నిర్లక్ష్యానికి, అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదని మరోసారి నిరూపితమైందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని కిషన్‌రెడ్డి విమర్శించారు. అధికారంలోకి రాగానే.. కేసీఆర్, వారి కుటుంబ సభ్యులు, మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన అవినీతిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్, రేవంత్‌రెడ్డి పెద్ద పెద్ద హామీలు ఇచ్చారని ప్రస్తావించారు. కానీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తికావొస్తున్నా.. ఏ ఒక్క అవినీతి, అవకతవకలపై సమగ్ర దర్యాప్తు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని సీఎం అన్నారని చెప్పారు.. అలాగే, ఫార్ములా వన్ రేస్ పేరు మీద చేసిన ఖర్చులు, డ్రగ్స్ కేసు, భూ ఆక్రమణలు, భూ కేటాయింపులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాల్లో అవినీతి, అక్రమాలు జరిగాయని.. అవినీతి సొమ్మును కక్కిస్తానని పదే పదే రేవంత్‌రెడ్డి ప్రకటించినప్పటికీ వాటిపై ఒక్కటంటే ఒక్క చర్య కూడా ఎందుకు తీసుకోలేదని నిలదీశారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులపై.. రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోకపోవడానికి కారణం.. ఈ రెండు పార్టీల మధ్య ఉన్న దోస్తీయేనని విమర్శించారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు 'డూప్ ÷టింగ్' చేస్తూ.. 'నేను గిచ్చినట్లు చేస్తా, నువ్వు ఏడ్చినట్లు చేయి' అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలను రెండు పార్టీలు మోసం చేస్తున్నాయని ఆగ్రహించారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ అవినీతి పాలన నుంచి విముక్తి కోసం.. మార్పు కావాలని కాంగ్రెస్‌కు ఓటేశారని తెలిపారు.

# ఆర్టీసీ సమ్మెతో బస్సులకు రెస్ట్

హైదరాబాద్: చాలాలకాలం తరవాత ఆర్టీసీ బస్సులు సేదదీరుతున్నాయి. సమ్మె కారణంగా అన్ని బస్సులు ఆయా డిపోలకే పరిమితం అయ్యాయి. తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతోంది. ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో మంగళవారం అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగారు. దీంతో బస్ డిపోల్లో ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. డిపోల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సమ్మెతో రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పలు చోట్ల ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. కార్మికుల సమ్మెతో పెద్దపల్లిలో 150 బస్సులు డిపోనకే పరిమితమయ్యాయి. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు ఆందోళన చేపట్టారు. మహబూబ్‌నగర్‌లో 112 బస్సులు డిపోనకే పరిమితం కాగా.. ప్రయాణికుల కోసం 16 విద్యుత్ బస్సులను అధికారులు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో బస్సులన్నీ డిపోలకే పరిమితమయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో ఆర్టీసీ అద్దె బస్సులను నడుపుతోంది. కండక్టర్ లేకుండా వీటిని తిప్పుతోంది. మరోవైపు బస్సులు లేక పలు చోట్ల ప్రైవేట్ వాహనాలను ప్రయాణికులు ఆశ్రయిస్తున్నారు. అన్ని జిల్లాల వ్యాప్తంగా అర్ధరాత్రి నుంచే బస్సులను డిపోలకు పరిమితం చేశారు. రహదారులపై బైఠాయించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉదయం నుంచి బస్సులన్నీ నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ వంటి మహానగరంలో దాదాపు రోజుకు 25 లక్షల మంది ప్రజా రవాణాను వినియోగిస్తున్నారు. ఇదే అదనుగా వారు అధిక ఛార్జీలను వసూలు చేస్తున్నారు.కరీంనగర్‌లో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ప్రైవేటు డ్రైవర్‌తో నడిపిస్తున్న అద్దె బస్సు లారీని ఢీకొట్టింది. కరీంనగర్‌లోకి కోతిరాంపూర్ బైపాస్ వద్ద బస్సు అదుపు తప్పడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆర్టీసీ బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. కాగా, శిక్షణ లేని డ్రైవర్లతో బస్సులు నడిపిస్తుండటం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీజీఎస్ ఆర్టీసీ కార్మికుల సమ్మెతో హైదరాబాద్ మెట్రో రైల్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. మెట్రో రైళ్ల సంఖ్య, ఫ్రీక్వెన్సీ పెంచాలని నిర్ణయించారు. ఆర్టీసీ సమ్మె ముగిసేవరకూ 56 మెట్రో రైళ్లను నడపనున్నట్లు అధికారులు వెల్లడించారు. మియాపూర్- ఎల్.బి.నగర్ కారిడార్‌లో 4 నిమిషాల 20 సెకన్ల విరామంతో, అలాగే నాగోల్- రాయదుర్గం కారిడార్‌లో 3 నిమిషాల 40 సెకన్ల విరామంతో రోజంతా గరిష్ఠంగా 56 రైళ్లను నడపనున్నట్లు తెలిపారు. చివరి మెట్రో రైలు సర్వీస్ రాత్రి 11 గంటల తర్వాత కూడా పొడిగించేలా చర్యలు చేపట్టినట్లు మెట్రో అధికారులు పేర్కొన్నారు. అయితే, కార్మికుల సమ్మెతో నగరవాసులు మెట్రో రైళ్లపై ఆధారపడాల్సి వచ్చింది. ఉదయం నుంచి రైళ్లన్నీ కిక్కిరిసిపోతున్నాయి. నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు తండోపతండాలుగా మెట్రోస్టేషన్లకు తరలివస్తున్నారు. ౼

వేగుచుక్క

# అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు.


## తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.

## నగర ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు వెల్ నెస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత ఫ్యామిలీ హెల్త్ కార్డులు పంపిణీ.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఏప్రిల్ 22 :**













అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు జారీ అయ్యేలా తెలంగాణ మీడియా అకాడమీ చిత్తశుద్ధితో కృషి చేస్తోందని అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎవరికీ అన్యాయం జరుగకుండా చూస్తామని భరోసా కల్పించారు. నిజామాబాద్ నగర ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు వెల్ నెస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత ఫ్యామిలీ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. న్యూ అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, జర్నలిస్టులకు లాంఛనంగా కార్డులు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర అక్రిడిటేషన్ కమిటీ నాలుగవ విడత సమావేశం గురువారం జరగనుందని తెలిపారు. జర్నలిస్టు సంఘాలు, పాత్రికేయుల అభ్యర్థనల మేరకు అక్రిడిటేషన్ల జారీ కోసం ఉద్దేశించిన 252 జీఓలో అవసరమైన సవరణలు ప్రభుత్వానికి ప్రతిపాదిస్తామని అన్నారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియలో ఎవరూ ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, అర్హులైన వారందరికీ తప్పనిసరిగా అక్రిడిటేషన్లు జారీ అవుతాయని అన్నారు. స్పోర్ట్స్ జర్నలిస్ట్ లు, కార్టూనిస్టులు, ఫిలిం, కల్చరల్ జర్నలిస్టులకు కూడా కార్డులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జర్నలిస్టులందరికీ పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా మీడియా అకాడమీ చర్యలు తీసుకుందని అన్నారు. సర్క్యులేషన్ ప్రాతిపదికన కార్డులను రాష్ట్ర, జిల్లా స్థాయిలో జారీ చేస్తారని చెప్పారు. కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసే విధి విధానాల కోసం సబ్ కమిటీ వేశామని, కమిటీ నివేదిక మేరకు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

జర్నలిజంతో సంబంధం లేని వారికి మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రిడిటేషన్లు జారీ కాకుండా చూడాలన్నారు. దేశంలోనే మరెక్కడా లేనివిధంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక సంఖ్యలో అక్రిడిటేషన్ కార్డులు ఉన్నాయని, ఇదివరకటి తరహాలోనే ఈసారి కూడా కార్డులు జారీ చేయబడతాయని అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీ విషయమై రెండు మూడు రోజుల్లోనే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రితో భేటీ ఉందని, ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని నమ్మకం ఉందన్నారు. కాగా, జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చి హెల్త్ కార్డులు అందించిన వెల్ నెస్ ఆసుపత్రి యాజమాన్యాన్ని చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ రాష్ట్ర కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ కవితా రెడ్డి, డీపీఆర్ఓ పద్మశ్రీ, వెల్ నెస్ ఆసుపత్రి యాజమాన్య ప్రతినిధులు అసద్ ఖాన్, ముబీన్ పటేల్, భార్గవ్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, సుభాష్, కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టు సంఘాల నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలి.

## ఆర్ అండ్ బి అధికారులతో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సమీక్ష.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**



రోడ్లు భవనాల శాఖ పరిధిలో కొనసాగుతున్న పనుల్లో నాణ్యతతో చేపట్టాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. నగరంలోని సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టీయూ ఎఫ్ఐడీఎస్ కింద గతంలో రూ. 60 కోట్ల నిధులతో చేపట్టిన పనులను తొందరగా పూర్తి చేయాలన్నారు. అలాగే ఎల్లమ్మ గుట్టలోని సోనీ ఫంక్షన్ హాల్ సమీపంలో గల బ్రిడ్జి పనుల పురోగతిని తెలుసుకున్నారు. నగరంలోని ఆర్య నగర్ రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి దత్తాత్రేయ మందిరం వరకు రూ.22 కోట్ల నిధులతో చేపట్టిన రోడ్డు పనులపై సమీక్షించారు అలాగే నూతనంగా నగరంలో చేపట్టే బీటీ రోడ్ల ప్రతిపాదనలను తయారు చేయాలని సూచించారు. సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. ప్రజా అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ పారదర్శకంగా పనులు చేపట్టాలని నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో రోడ్లు భవనాల శాఖ ఈ ఈ అజ్మీరా రాము, డిఈ ప్రవీణ్, ఏఈ సాయికుమార్ గుప్తా పాల్గొన్నారు.

## తెరుచుకున్న పవిత్రమైన కేదార్‌నాథ్ ఆలయం ..



**వేగుచుక్క న్యూస్:** చార్ ధామ్ యాత్రలో అత్యంత కీలక ఘట్టం ప్రారంభమైంది. హిమాలయాల ఒడిలో కొలువైన ఈ పుణ్యక్షేత్రం ద్వారాలు భక్తులకు తిరిగి తెరుచుకున్నాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల పుష్పాలతో అద్భుతంగా అలంకరించారు. గడ్డకట్టే చలిని కూడా లెక్కచేయకుండా వేలాది మంది భక్తులు భక్తి భావంతో "ఓం నమః శివాయ" అంటూ శివయ్యను దర్శించుకోవడానికి తరలివచ్చారు.

## టీయూ సౌత్ క్యాంపస్ లో.. "ప్రపంచ ధరిత్రి దినోత్సవం".



**వేగుచుక్క న్యూస్, బిక్నూర్:**

తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణంలోని జియో ఇన్ఫర్మేటిక్స్ విభాగంలో బుధవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ, "మన భూమి -- మన బాధ్యత" అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని ఆయన సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తే, ప్రత్యామ్నాయ మార్గాలను వాడాలన్నారుజియో ఇన్ఫర్మేటిక్స్ విభాగాధిపతి డాక్టర్ డి. సబితా మాట్లాడుతూ "భూమిని కాపాడటం అంటే భవిష్యత్తును కాపాడినట్టే" అని అన్నారు. పర్యావరణాన్ని సంరక్షించడం ప్రతి మనిషి కర్తవ్యం అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. సుధాకర్ గౌడ్, విభాగాధిపతి డాక్టర్ డి. సబితా, డాక్టర్ టీ. ప్రతిజ్ఞ, డాక్టర్ నారాయణ గుప్తా, ఏపిఆర్ఓ డా.సరిత పిట్ల, ఉమెన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ వైశాలి, డాక్టర్ ఇంద్రకరణ్ రెడ్డి, డాక్టర్ కనకయ్య, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, మహిపాల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు "ప్రశ్నించే తత్వాన్ని" అలవర్చుకోవాలి.




## ఎమ్మెల్సీ, ప్రజా వాగ్గేయకారుడు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గోరటి వెంకన్న పిలుపు.

## విద్యార్థుల భాగస్వామ్యం లేకుండా చరిత్రలో ఏ ఉద్యమం విజయవంతం కాలేదని వెల్లడి.

## ఘనంగా తెలంగాణ విశ్వవిద్యాలయ వార్షికోత్సవ ఉత్సవాలు.



**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి:**

విద్యార్థులు విద్యతో పాటు "ప్రశ్నించే తత్వాన్ని" అలవర్చుకోవాలనీ ఎమ్మెల్సీ, ప్రజా వాగ్గేయకారుడు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గోరటి వెంకన్న పిలుపునిచ్చారు. తెలంగాణ విశ్వవిద్యాలయ వార్షికోత్సవ ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన గోరటి వెంకన్న మాట్లాడుతూ, సమాజానికి విద్యార్థులు భూమిక లాంటి వారని, విద్యార్థుల భాగస్వామ్యం లేకుండా చరిత్రలో ఏ ఉద్యమం విజయవంతం కాలేదని పేర్కొన్నారు. విద్యార్థులు తమ తమ కుటుంబ ఆర్థిక స్థితిగతులను తప్పకుండా పరిగణలోకి తీసుకొని ముందుకు సాగాలని పేర్కొంటూ పాశ్చాత్య పోకడలకు దూరంగా ఉండాలని మరీ ముఖ్యంగా మద్యం, మారకద్రవ్యాల మత్తుకు బానిసలు కాకూడదని హితవు పలికారు. తరువాత తనదైన శైలిలో పాటలు పాడి విద్యార్థులను ఉత్తేజపరిచారు.

**విద్యార్థులు దేశ భవితకు పునాది: ఉపకులపతి ఆచార్య టి. యాదగిరిరావు**

ఈ వార్షికోత్సవ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన వర్సిటీ ఉపకులపతి ఆచార్య టి. యాదగిరిరావు విద్యార్థులదేశించి మాట్లాడుతూ, దేశ భవిత, భవిష్యత్తు మరియు అభివృద్ధి విద్యార్థుల ఎదుగుదలపై మాత్రమే ఆధారపడి ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతోపాటు పోటీ పరీక్షలు ఎదుర్కొనడంలో కావలసిన సమాచారాన్ని సేకరించి ఒక ప్రణాళిక ప్రకారం కష్టపడి మీరు నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకొని మీకు మీ కుటుంబాలకు ఈ దేశానికి గర్వకారణంగా నిలవాలని ఉద్ఘాటించారు.





**వర్సిటీ రిజిస్ట్రార్ యం. యాదగిరి మాట్లాడుతూ,**

నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడంలో ఎదురయ్యే సవాళ్లను మనోధైర్యంతో ఎదుర్కొని మీరు ఆశించిన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆకలింపు చేసుకుని ముందుకు సాగాలని హితవు పలికాడు. ఈ కార్యక్రమంలో కల్చరల్ ఆక్టివిటీస్ డైరెక్టర్ ఆచార్య కె. లావణ్య యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి. రాంబాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణ చక్రవర్తి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ ఆరతి, యూనివర్సిటీ లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. ప్రసన్న రాణి, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కన్వీనర్ డాక్టర్ జి. బాలకిషన్ మరియు వివిధ విభాగాల ఆచార్యులు మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యుల అసోసియేషన్.. జిల్లా అధ్యక్షుడిగా డా.శ్రీనివాస్.

## - ప్రధానకార్యదర్శిగా డా.శరత్. నూతన జిల్లా కమిటీ ఎన్నిక.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి:**







తెలంగాణ ప్రభుత్వ వైద్యుల అ సోసియేషన్ జిల్లా కార్యవర్గ ఎన్నికను మంగళవారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా డా.శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా డా.శరత్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కోశాధికారిగా రాజు, ఉపాధ్యక్షులుగా రేఖ, యాదగిరి, ప్రవీణ్ కుమార్, జనరల్ కౌన్సిల్ మెంబర్లుగా విజయ్ రాజ్, మధుసూదన్, జ్యోతి, జాయింట్ సెక్రటరీలుగా కవిత, పార్థ సారధి, వెంకటేశ్వర్లు, ఈసీ మెంబర్లుగా శివప్రసాద్, శ్రీనివాస్, గౌతమి, సంగీత్ కుమార్, మౌనిక, సమీన ఎన్నికయ్యారు.

వేగుచుక్క

# నలందలో.. ఘనంగా "గ్రాడ్యుయేషన్ డే".

- అకాడమిక్ ఎక్సెన్స్ అవార్డు సెరిమని-26 వేడుకలు.
- అలరించిన సినీనటి, "కితకితలు" సినిమా ఫేమ్ గీతా సింగ్.
- పాల్గొన్న పాఠశాల యాజమాన్యం ప్రసాద్, సాగర్.
























**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్:**

పట్టణంలోని మామిడిపల్లిలో గల నలంద పాఠశాలలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే, అకాడమిక్ ఎక్సెన్స్ అవార్డ్ సెరిమని ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీనటి, "కితకితలు" సినిమా ఫేమ్ గీతా సింగ్ రావడం మరింత ఉత్సాహాన్ని పెంచింది. పాఠశాల యజమాన్యం ప్రసాద్, సాగర్ లు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో కలిసి మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వచ్చే విద్యా సంవత్సరం(2026-27) క్యాలెండర్ ను గీత సింగ్ మరియు ఉపాధ్యాయుల సమక్షంలో ఆవిష్కరించారు. పాఠశాలలో నిర్వహించే వివిధ విద్యస్థాయి నైపుణ్యాలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు, మరియు విద్యార్థుల యొక్క ప్రతి టాలెంట్ను గుర్తించి వారికి సర్టిఫికెట్లు, ప్రశంస పత్రాలను మరియు మెడల్స్ ను బహుకరించారు. ఈ విద్యా సంవత్సరం ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలతో పాటు సర్టిఫికెట్స్ అందజేశారు.

**పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ,**

విద్యా ప్రాముఖ్యతను మరియు విద్యార్థులు ఆయా రంగాలలో సాధించిన విజయాలను కొనియాడారు. విద్యార్థుల యొక్క కృషికి అహర్నిశలు కష్టపడినా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వచ్చే సంవత్సరం నలంద స్కూల్లో అబాకస్, ఐఐటి, ఒలంపియాడ్, చేతిరాత మెరుగుపరుచుటకు లూసిదా, ఇంకా మెరుగైన విద్య కొరకు కొత్త సంవత్సరానికి కొత్త ఆలోచనతో తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన గీత సింగ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వారి  తల్లిదండ్రులకు మరియు తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.